


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న

మన దునియా

మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9490056011,9603969335 నంబర్లకు

వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



సంపుటి: 04 సంచిక: 30 సోమవారం అక్టోబర్ 05, 2026 పేజీలు: 08 వెల: రూ.4.00


# గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం



**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

పచ్చని పల్లెల్లో బెల్ట్ షాపులు చిచ్చు పెడుతుంటే ఆపాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో తోగుతున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. బడి, గుడి, లేని ఊరు ఉంటుందేమో కానీ బెల్టు షాపు లేని ఊరంటు అంటూ లేదంటే అందులో అదే అతియా శక్తి లేదు. ప్రభుత్వాలు సైతం ఆదాయ మార్గాల పైన దృష్టి పెట్టుండం, ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి పట్టించుకోవడం లేదని ఆరోపణలు ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి.ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే వరకు బెల్ట్ షాప్ఇల్లీగల్ బెల్ట్ షాప్స్ లో పుణ్యమా అని యువత మద్యం మత్తులో తూగుతుంటే, వారిని కన్న తల్లిదండ్రులు బాధ వర్ణరాహితం. కొన్ని చోట్లా బెల్ట్ షాపులకు టెండర్లు వేసి, పోటీపడి మరి మద్యం షాపులు దక్కించుకొని విచ్చలవిడిగా మద్య అమ్మకాలు విక్రాయిస్తుంటే నివారించాల్సిన అధికారులు మద్యం షాప్ నిర్వాహకులు ఇచ్చే మామూళ్ల మత్తులో తోగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భీంగల్, వేల్పూర్ ఆర్మూర్, హైవే పక్కన కిరాణా దుకాణాల్లో మద్యం ఏరులై పారుతుంది. కనీసం అటువైపు చూడని వైనం. ఎన్నో అసాంఘిక. కార్యాపాలకు అడ్డగా మారాయి. నెలల వారీగా మామూలు. మత్తులో అధికారులు. అధికారులపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాడ్వాయి, మండలాల్లో జోరుగా మద్యం దుకాణాలు. మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉన్నాయి. ఒక్కో గ్రామంలో రెండు నుంచి మూడు బెల్ట్ షాపులు వెలిశాయి. కిరాణా షాప్ లు, హోటల్లు, అన్ని చోట్ల మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో వేలం వేసి మరి బెల్టు షాపులు విక్రయిస్తుంటే వాటిని పోటీ పడి మరి దక్కించుకుని మద్యం విక్రయాలు చేపడుతున్నారు.

**పెడదారిన పడుతున్న యువత - వీధిన పడుతున్న కుటుంబాలు .. బార్లను తలపిస్తున్న- పర్మిట్ రూములు .. నిబంధనలు గాలికీవదులుతున్న మద్యం**

**షాప్ నిర్వాహకులు మామూళ్ల మత్తులో ఆబ్కారి శాఖ అధికారులు ప్రభుత్వాలకు ఆదాయమే ముఖ్యమా ..? ప్రజా శ్రేయస్సు పట్టదా ..? నియంత్రణపై పోలీస్ శాఖ చర్యలేవి ..?**

మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
సోమవారం
అక్టోబర్ 05, 2026

# బొగ్గు బకాయిల వసూలుపై రివ్యూ నిర్వహించాలి

## ఫిట్ ఇచ్చిన అనారోగ్య సమస్యలున్న వారికి రీ మెడికల్ నిర్వహించాలి

**మన దునియా, అక్టోబర్ 04,మంచిర్యాల జిల్లా**

మందమర్రి యూనియన్ ఆఫీసులో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ప్రధాన కార్యదర్శి అల్లి.రాజేందర్ రాష్ట్ర కార్యదర్శి కుంట. ప్రవీణ్ లు మాట్లాడుతూ కోల్ ఇండియాకు లాభాలు తగ్గినప్పటికీ కార్మికులకు రావాల్సిన పిఎల్ఆర్ బోనస్ విషయంలో అన్ని సంఘాలు కార్మికులు ఇచ్చిన మద్దతుతో గత సంవత్సరం కన్నా ఎక్కువగా పి ఎల్ ఆర్ బోనస్ ను పెంచుకోవడం కార్మికులు ఇచ్చిన బలంతోనే సాధ్యమైందని భవిష్యత్తులోనూ 12వ వేజ్ బోర్డ్ సాధనకు కార్మికులు కార్మిక సంఘాలకు మద్దతు తెలుపాలని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికే లాభాలు చెప్పకుండా కోల్ ఇండియాతో జరిగిన పి ఎల్ ఆర్ బోనస్ చర్చల్లో పాల్గొనడం సరైన విధానం కాదని ఇప్పటికైనా యాజమాన్యం గత ఆర్థిక సంవత్సరం లాభాలను తెలియజేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం ఇటీవల నిర్వహిస్తున్న మెడికల్ బోర్డులో కార్మికులకున్న అనారోగ్య పరిస్థితిని పూర్తిస్థాయిలో పరిగణలోకి తీసుకోకుండా ఫలితాలు ఇవ్వడం సరైనది కాదని, ఒక సంవత్సరం తర్వాత రీమెడికల్ నిర్వహించాలన్న నిబంధనను సవరించి నిజంగా అనారోగ్య సమస్యలు ఉన్న వారికి మళ్లీ రీ-మెడికల్ నిర్వహించాలని, ఉదాహరణకు కాసిపేట గనిలో కాలు కోల్పోయిన వ్యక్తితో పాటు మోకాలు చిప్ప మార్పిడి మరియు గుండెకు స్టంట్లు వేసుకున్న వారిని మళ్లీ మానవత దృక్పథంతో మెడికల్ బోర్డుకు పిలిచి పరీక్షించాలన్నారు. బొగ్గు రవాణాను పెంచాలని చెబుతున్న ప్రభుత్వం సంస్థకు రావలసిన బకాయిలను ఎందుకు ఇప్పించడం లేదని ప్రస్తుత పరిస్థితుల్లో సింగరేణి సంస్థకు బకాయిలు ఇస్తేనే బొగ్గు ఇచ్చేలా స్వతంత్ర నిర్ణయాలు తీసుకునేలా యాజమాన్యంకు ఆదేశాలు ఇవ్వాలని అప్పుడే బకాయిలు పేరుకు పోకుండా ఉండే అవకాశం ఉన్నదన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలతో కార్మికులకు రక్షణ పరికరాలు సమయానికి ఇవ్వలేని స్థితికి వచ్చినందున ప్రభుత్వాలు తమ సొంత పేరు కోసం కాకుండా సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే అధికారాలు ఇవ్వాలన్నారు.



చివరకు సంస్థను ప్రభుత్వాల చేతుల మీదుగా అపాయింట్మెంట్ లెటర్లు ఇచ్చిన వారికి ఉద్యోగాలు కూడా తామే ఇవ్వాలన్నట్లు ఎదురుచూసే స్థితికి తెచ్చిన తీరు సరైనది కాకుండా సంస్థ పట్ల స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే విధంగా చూడాలని అన్నారు. యాజమాన్యం ఉత్పత్తి కాకుండా ఇతర అంశాల వైపు దృష్టి మరణిస్తున్నందున సంస్థల పని చేస్తున్న యువ కార్మికులకు ఆదిశగా ట్రైనింగ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు జడల ప్రవీణ్, ధనిశెట్టి సురేష్,బుద్దే సురేష్, నాగవల్లి శ్రీధర్, భేతి భరత్,చైతన్య రెడ్డి, బాసబోయిన.కుమారస్వామి లు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర బహుకరణ వేడుకలో చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్4 చిలకలూరిపేట రూరల్ :**

చిలకలూరిపేట మార్కెట్ యార్డు డైరెక్టర్ ఆముదాల లీలాకిషోర్-మౌనిక దంపతుల కుమారుడు శివ నాగ గణేష్, కుమార్తె రాజశ్రీలక్ష్మి లకు నూతన వస్త్ర బహుకరణ వేడుక గణపవరం గ్రామంలోని మండలనేని ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్యఅతిథులుగా చిలకలూరిపేట జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ హాజరై చిన్నారులను ఆశీర్వదించి, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పిళ్ళా ఆదిత్య తేజ, జాగ్రోతు అయ్యప్ప స్వామి, రామిశెట్టి తేజ, రావువారి అజయ్ కుమార్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.





# చిలకలూరిపేటలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన మరియు తనిఖీలు

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా ) అక్టోబర్ 4**

చిలకలూరిపేట:పట్టణంలోని రద్దీ ప్రాంతమైన అడ్డరోడ్డు సెంటర్ వద్ద సీఐ రమేష్ ఆదేశాల మేరకుట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ నేపథ్యంలో ఎస్సై హాజరత్తయ్యఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది.ఈ తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని వారికి, నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ట్రాఫిక్ చలానాలు విధించారు.అదేవిధంగాప్రయాణ సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని,సీటు బెల్టు పెట్టుకోవాలని మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రాణ రక్షణకు ఎంత ముఖ్యమో యువతకు, వాహనదారులకు ఎస్సై హాజరత్తయ్య అవగాహన కల్పించారు.రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



# క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి: ఎస్ఐ రాజ్‌కుమార్

**మన దునియా,మహబూబాబాద్,కొత్తగూడ:అక్టోబర్ 04**

మహబూబాబాద్ (కొత్తగూడ):యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్నామని స్థానిక ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. కొత్తగూడ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన యూత్ సభ్యులకు ఆదివారం ఆయన సొంత ఖర్చులతో వాలీబాల్ కిట్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజ్‌కుమార్ మాట్లాడుతూ... యవత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో సాధన చేసి, మండల, జిల్లా స్థాయిల్లో రాణించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడా సామగ్రిని అందజేసిన ఎస్ఐ రాజ్‌కుమార్‌కు రాంపూర్ గ్రామ యువకులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా రూరల్ సీఐ సుబ్బ నాయుడు

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్4**

నాదెండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గణపవరం జాతీయ రహదారిపై ప్రయాణికుల ప్రాణ రక్షణే ధ్యేయంగా రూరల్ సీఐ సుబ్బ నాయుడు తన మానవీయ దృక్పథాన్ని చాటుకున్నారు. అర్ధరాత్రి వేళ కేవలం విధి నిర్వహణకే పరిమితం కాకుండా, వాహనదారులు క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలన్న ఉన్నత సంకల్పంతో ఆయన స్వయంగా రంగంలోకి దిగారు. ఎస్సై వెంకటేశ్వరరావుతో కలిసి రాత్రి వేళల్లో అతివేగం, నిద్రమత్తు వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు రహదారిపై రేడియం స్టిక్కర్లు అతికించిన డ్రమ్ములను ఏర్పాటు చేశారు. ప్రయాణికులను తన సొంత కుటుంబ సభ్యుల్లా భావిస్తూ, రాత్రి సమయాల్లో సైతం రోడ్డుపైనే ఉండి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సీఐ సుబ్బ నాయుడు అంకితభావాన్ని స్థానికులు, ప్రయాణికులు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు.



# తెలంగాణలో దసరా నుంచి కొత్త పింఛన్లు!

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 04**

తెలంగాణలో దసరా సందర్భంగా పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. త్వరలో సామాజిక పింఛన్లకు అర్హుల జాబితాను సిద్ధం చేసి, దసరా నుంచి కొత్త పింఛన్లు అందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బతుకమ్మ చీరల పంపిణీని కూడా త్వరలో ప్రారంభించనున్నారు. ఈసారి చీరల డిజైన్‌లో మార్పులు చేసినట్లు సమాచారం. అలాగే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించేలా కేసీఆర్ కిట్ తరహాలో మరో పథకాన్ని కూడా దసరా సందర్భంగా ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.



# కందిమళ్ల నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 4**

గుంటూరు నగర వాస్తవ్యులు, జగద్గురు టెక్స్ టైల్స్ మేనేజింగ్ డైరెక్టర్, LVR క్లబ్ మాజీ అధ్యక్షులు కందిమళ్ల నాగేశ్వరరావు ఈ నెల 24న స్వర్గస్తులయ్యారు.వారి పెద్దకర్మ కార్యక్రమం ఈరోజు గుంటూరు నగరంలోని ఎ కన్వెన్షన్‌లో జరగగా, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, సోమేపల్లి వాసు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పమిడి శ్రీనివాస్, గ్రంధి ఆంజనేయులు, ఘంటా మురళి తదితరులు పాల్గొన్నారు.



# APJPS సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 4**

పట్టణంలోని మెడికల్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి (ఆప్జీపీఎస్) ఆధ్వర్యంలో పాత్రికేయుల సంక్షేమం, సమస్యల పరిష్కారం లక్ష్యంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీనియర్ రిపోర్టర్లు దార్ల బుజ్జిబాబు, షేక్ అల్లాబక్షు, మురికిపూడి ప్రసాద్‌లను ఆయన సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. నీతిగా, నిజాయితీగా రాసే వార్తలో నిజం ఉంటే అందరూ అండగా ఉంటారని, బ్లాక్‌మెయిలింగ్ కోసం రాసే వార్తకు సమాజం అండగా ఉండదన్నారు. రాసే వార్తలో సత్యం ఉండాలని, దాని వల్ల పదిమందికి ఉపయోగం జరగాలని సూచించారు.జ్ఞానపరంగా ఎదిగిన తీరుకు దార్ల బుజ్జిబాబు, సమాజ సేవలో మురికిపూడి ప్రసాద్, క్షుణ్ణంగా అధ్యయనం చేసి నిర్భయంగా వార్తలు రాసే విషయంలో అల్లాబక్షు ఆదర్శనీయులని కొనియాడారు. పాత్రికేయ వృత్తి అంటే సమాజంలోని సమస్యలను తెలియజేస్తూ ప్రజలను, నాయకులను, అధికారులను చైతన్యవంతులను చేయడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చుకోల మురళీకృష్ణ, అంజిరాజు, పమిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
సోమవారం
అక్టోబర్ 05, 2026

# మంథనిలో కల్తీ మటన్ అమ్మకాలు?

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు!

**మన దునియా,మంథని:అక్టోబర్ 04**

పెద్దపల్లి జిల్లా మంథని లో కల్తీ మాంసం అమ్మకాలు ఇష్టానుసారంగా జరుగుతున్నాయి చనిపోయిన రోగాల బారిన పడిన గొర్రెలు, మేకలను కోసి అమ్ముతున్నట్లు సమాచారం. కొందరు వ్యాపారులు కిలోల కొద్దీ ఆ మాంసాన్ని దాబా, హోటళ్లకు సప్లై చేస్తున్నట్లు తెలుస్తుంది, మంథని మునిసిపల్ అధికా రులు చూసి చూడన ట్లుగా వ్యవహరిస్తు న్నారని,అవేవీ పట్టించుకోవట్లేదని ఆరోపణలు వినవస్తున్నాయి, మంథని మునిసిపల్ సిబ్బంది తోపాటు వెటర్నరీ అధికారు లు, మేకలు గొర్రెల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ పరీక్షించి, ఈ మాంసాన్ని తినొచ్చు అని మునిసిపల్ కార్యాలయ స్టాంప్ వేసిన మాంసాన్నే మార్కెట్లో అమ్మాలి, కానీ మంథని పట్టణంలో అలాంటి పరిస్థితి లేదు, నడవలేని పరిస్థితిలో ఉన్న గొర్రెలు, మేకలను, బైకులపై తీసుకొచ్చి కట్ చేసి వాటి మాంసాన్ని ఇష్టం వచ్చిన ధరల కు మాంసం ప్రియు లకు అమ్ముతున్నారు. రెగ్యులర్ గా వెళ్ళే మటన్ షాప్ లోకి వెళ్లి మాంసాన్ని తీసుకుంటున్నారు. కానీ అమ్మకం దారులు మాత్రం వినియోగదారుల నమ్మకాన్నే క్యాష్ చేసుకుంటున్నారు. మరోవైపు కొందరు మటన్ షాపుల నిర్వాహకులు పాత డేట్ల స్లిప్పులతోనే అమ్మకాలు చేస్తున్న ట్లు తెలిసింది. చనిపోయిన రోగాల బారిన పడిన గొర్రెలు మేకలను కట్ చేసి వాటి మాంసాన్ని మార్కెట్లో అమ్మడంతో కొందరు మాంసం ప్రియులు అనారోగ్యం బారిన పడుతున్నట్లు తెలుస్తుంది,ఇప్పటికైనా మున్సిపల్ అధి కారులు స్పందించి ఆరోగ్యకరమైన మేకల మాంసాన్ని అమ్మే విధంగా చర్య లు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




# రెండో వార్డులో అధ్వానంగా రహదారి

## గుంతలు బురద వాహనదారులు ప్రజలు అవస్థలు

**మన దునియా , వాజేడు అక్టోబర్ 4**

స్థానిక రెండో వార్డులోని రహదారి అధ్వానంగా తయారైంది వార్డు ప్రజలకు బడి పిల్లలకు చిన్న పిల్లలకు రోడ్డుపై రావాలంటే నరకం చూపిస్తుంది ఆ రోడ్డు వెంబడి ఆటోలు ట్రాక్టర్లు ఎక్కువ రావడం వలన లోతు గాడీలు అయి బుర్దమయంగా మారి రాకపోకలకు తీవ్ర విఘాతం కలుగుతుంది పంచాయితీ అధికారులు సర్పంచ్ పట్టించుకోక పోవడంతో రెండో వార్డు నెంబర్ తోంగల ఉషారాణి పలుమార్లు గ్రామసభలో విన్నవించిన మినిట్స్ బుక్కులో తీర్మానం చేసినా సర్పంచ్ పట్టించుకోలేదు కొంతకాలంగా పట్టించుకోక పోవడంతో వార్డు ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నరూ

**రాకపోకలకు తీవ్ర అంతరాయం**

రోడ్డుపై ఏర్పడిన వర్షపు నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి వాహనాలు కాలినడక వెళ్లేవారు స్కూలుకు వెళ్లే పిల్లలు వృద్దులు నియంత్రణ తప్పిపోయి గుంతలో పడటం నిత్యం జరుగుతున్నాయి ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వృద్ధులు రోడ్డుపై నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రాత్రి సమయంలో వృద్దులు బయటికి వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు గుంతలో పడి గాయాల పాలవుతున్నారు

**పట్టించుకోని సర్పంచ్**

రహదారి పునర్నిర్మాణం లేదా కనీసం గుంతలు పూడ్చాలని పలుమార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండ పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి**



ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రెండో వార్డు రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టి మోకాలి లోతు గుంతలను పూడ్చాలని సమస్యను



పరిష్కరించాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు లేని పక్షంలో పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలపటానికి సిద్ధమవుతున్నట్లు హెచ్చరించారు

# గోదావరిలో నీళ్లున్నా మోటార్లు ఆన్ చేయట్లేదు: హరీశ్‌రావు



**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 04**

గోదావరిలో నీళ్లున్నా మోటార్లు ఆన్ చేయట్లేదు: హరీశ్‌రావు తెలంగాణ : కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. కళ్లెదుట గోదావరి నీళ్లున్నా మోటార్లు ఆన్ చేయకుండా రైతుల ఉసురు పోసుకుంటున్నారని ఆరోపించారు. కన్నెపల్లిలో మోటార్లు ఆన్ చేస్తే నర్సాపూర్, మంజీరాకు పుష్కలంగా నీళ్లు వస్తాయని అన్నారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు సురక్షితంగా ఉన్నాయని నివేదికలు వచ్చినా, నీళ్లు వాడుకోవచ్చని ఎన్డీఎస్ఏ హైకోర్టుకు స్పష్టం చేసినా, నీళ్లు పారితే ప్రజలకు కేసీఆర్ గుర్తొస్తారనే భయంతోనే రేవంత్‌రెడ్డి కాళేశ్వరం మోటార్లు ఆన్ చేయడం లేదని ధ్వజమెత్తారు.

# సన్న వడ్లకు ప్రైవేటు మార్కెట్‌లో జోరు

## - ప్రభుత్వ మద్దతు ధర కంటే ప్రైవేటులోనే అధిక ధర

## - పచ్చి ధాన్యాన్ని పొలం వద్ద కొనుగోలు చేస్తున్న వ్యాపారులు

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి::**

సన్న రకం వడ్లకు ఈసారి మార్కెట్లో డిండ్ భారీగా పెరిగింది. దీంతో పచ్చి ధాన్యానికే రికార్డు ధర లభిస్తోంది. ప్రైవేట్ వ్యాపారులు క్వింటాల్కు రూ.3,000 నుంచి గరిష్ఠంగా రూ.3,200 వరకు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు బోనస్ కలిపినా ప్రైవేట్ వ్యాపారులు అందిస్తున్న ధర ఎక్కువగా ఉండటంతో రైతులు ప్రైవేటు విక్రయాల వైపు మొగ్గు చూపుతున్నారు.

**వారం, పది రోజుల్లో కోతలు షురూ**

జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరి పంట ప్రస్తుతం చివరి దశలో ఉంది. మరో వారం, పది రోజుల్లో సన్న రకం వడ్ల కోతలు పెద్ద ఎత్తున ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే పంట పరిస్థితిని గమనిస్తున్న ప్రైవేట్ వ్యాపారులు రైతులను సంప్రదిస్తూ కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు. కోతలు పూర్తయిన వెంటనే పొలం వద్దే పచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు సిద్ధమవుతున్నారు.

**జిల్లావ్యాప్తంగా 734 కొనుగోలు కేంద్రాలు**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో.జిల్లావ్యాప్తంగా 734 కొనుగోలు కేంద్రాలుజిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఈసారి మొత్తం 734 ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. వర్ని, చందూర్, ఎడపల్లి. ధర్పల్లి నిజామాబాద్. ఆర్మూర్ బాల్కొండ కమ్మరపల్లి. భీమ్గల్. సిరికొండ. తదితర మండలాల్లో వరికోతలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

**ప్రైవేటులోనే ఎక్కువ ధర**

ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాల్కు రూ.2,441గా ఉంది. దీనికి రూ.500 బోనస్ కలిపితే రూ.2,941 అవుతుంది. అయితే ప్రైవేట్ వ్యాపారులు పచ్చి ధాన్యానికే క్వింటాలు 5.3,000 నుంచి 5.3,200 వరకు చెల్లిస్తున్నారు. దీంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కంటే ప్రైవేటు వ్యాపారులకే ధాన్యం విక్రయించేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

**ప్రైవేటులోనే ఎక్కువ ధర**

ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలు రూ.2,441గా ఉంది. దీనికి రూ.500 బోనస్ కలిపితే రూ.2,941 అవుతుంది. అయితే ప్రైవేట్ వ్యాపారులు పచ్చి ధాన్యానికే క్వింటాలు 5.3,000 నుంచి 5.3,200 శ చెల్లిస్తున్నారు. దీంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కంటే ప్రైవేటు వ్యాపారులకే ధాన్యం విక్రయించేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

**జిల్లాల నుంచి వ్యాపారుల రాక**

ఈ వానాకాలం సీజన్లో జిల్లాలో సుమారు 4.32 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ బావులు, బోర్ల కింద రైతులు పంటను కాపాడుకున్నారు. అలీసాగర్, గుత్ప ఎత్తిపోతల పథకాల కింద నీటి విడుదలతో చివరి దశలో ఉన్న వరి పంటలకు సాగునీరు అందింది. జిల్లాలో సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. మరోవైపు తో పాటు ఇతర జిల్లాలకు చెందిన వ్యాపారుల ప్రాంతాలకు చెందిన వ్యాపారులు కూడా పచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లాకు వస్తున్నారు.

**సన్న రకాలకు పెరిగిన డిమాండ్**

వర్షాభావ పరిస్థితుల కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వరి



సాగు విస్తీర్ణం తగ్గడం, సన్న రకాల ధాన్యానికి మార్కెట్లో డిమాండ్ పెరగడంతో ధరలు అనుకూలంగా ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు. వరికోతలు ప్రారంభం కాకముందే రైతుల పొలాల వద్దకు చేరుకుంటున్న వ్యాపారులు నేరుగా పచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు.

**తూకం కూడా కలిసొస్తుందంటున్న రైతులు**

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలంటే తేమశాతం 17కు వచ్చే వరకు ధాన్యాన్ని ఆరబెట్టాల్సి ఉంటుంది. ఇందుకు సమయం పట్టడంతోపాటు ధాన్యం బరువు కూడా తగ్గే అవకాశం ఉంది. ప్రైవేట్ వ్యాపారులు పచ్చి ధాన్యాన్నే కొనుగోలు చేస్తుండటంతో ధరతోపాటు తూకం కూడా కలిసొస్తుందని రైతులు చెబుతున్నారు. ధాన్యాన్ని ఆరబెట్టడం, కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండే ఇబ్బందులు లేకపోవడంతో పచ్చి ధాన్యాన్ని నేరుగా విక్రయించేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
సోమవారం
అక్టోబర్ 05, 2026

# కొత్త నాటకానికి తెరలేపిన జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్..!

**విద్యార్థులతో రోడ్డు పై ధర్నా చేపించిన ప్రిన్సిపాల్ నిర్వాకం**

**తన తప్పును దాచుకోవడం కోసం విద్యార్థులను పావుగా వాడుకుంటున్న తీరు**

**విద్యార్థులతో వెట్టి చాకిరి చేపిస్తూ, దొంగే దొంగ అన్న చందంగా, ప్రిన్సిపాల్ వ్యవహారంపై తల్లిదండ్రుల ఆగ్రహం**

**ప్రిన్సిపాల్ పర్యవేక్షణ లేకుండా పిల్లలు బయటికి ఎలా వచ్చారని, తల్లిదండ్రుల ఆవేదన**

**మా పిల్లలకు రోడ్డుపై ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని తల్లిదండ్రులు ఆందోళన**

**మా పిల్లల్ని కట్టెలు రొట్టెలు చేయించి రోడ్లపై కూర్చోబెట్టడానికేనా మేము పంపినది అని , ప్రిన్సిపాల్ పై తల్లిదండ్రుల విమర్శలు**

**ఇంత జరుగుతున్న ఈ ప్రిన్సిపాల్ వ్యవహారంపై జిల్లా యంత్రాంగం ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నిస్తున్న స్థానికులు**

**మన దునియా, మహబూబాబాద్: తొర్రూరు: అక్టోబర్ 04**

మహబూబాబాద్:తొర్రూరు డివిజన్ కేంద్రంలో గత కొన్ని రోజులుగా జ్యోతిబాపూలే పాఠశాలలో వరస ఘటనలతో అట్టుడికి పోతుంది. పాఠశాల ప్రిన్సిపాల్ తన ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తూ, పిల్లల చేత వెట్టి చాకిరి చేపిస్తూ, కట్టెలు కొట్టిస్తూ రొట్టెలు, చేపిస్తూ ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాఠశాల ప్రిన్సిపాల్ తీరుపై పలు మీడియాలో కూడా కథనాలు ప్రచురితం అయినది విధితమే. ఆతర్వాత, అధికార యంత్రాంగం, నిజ నిర్ధారణ చేయుటకు సన్నద్ధం కావడంతో, పాఠశాల ప్రిన్సిపాల్ కొత్త నాటకానికి తెర లేపడం చర్చనీయాంశంగా మారింది. ఆదివారం ఉదయం సుమారు 7 గంటల ప్రాంతంలో,



విద్యార్థులను రోడ్లపై కి వదిలి ప్లకార్డులతో ధర్నా చేయించడం, పట్టణ కేంద్రంలో హాట్ టాపిక్ గా మారింది. చదువు నేర్పి విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే, అసంఘటిత చర్యలకు పాల్పడడం పలు అనుమానాలకు తావిస్తుంది. అదే కాకుండా ఈ వరుస ఘటనలపై, వాస్తవాలు అధికారుల విచారణలో తేడాల్సింది పోయి, తన పైకి వస్తాయని భయంతో ప్రిన్సిపాల్, ఇలాంటి కట్టు కథలు అల్లుతున్నాడంటే, ఇతని యొక్క వ్యవహారం ఎంత మితిమీరిపోయిందో చెప్పనక్కర్లేదు అంటూ స్థానికులు విమర్శిస్తున్నారు. కావున జిల్లా ఉన్నత అధికారులు స్పందించి విద్యార్థులను రెసిడెన్షియల్ పాఠశాల నుండి బయటికి ఎవరు పంపించారో వారిపై తగు విచారణ చేపట్టి ప్రిన్సిపాల్ పై సంభందిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# వరంగల్‌లో అఖిలపక్షాల భేటీ..

**ఈసీ రాజీనామాకు డిమాండ్**

**జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి**

**అఖిలపక్షాల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు**

**మన దునియా,వరంగల్ జిల్లా: అక్టోబర్ 04**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఎల్బీనగర్‌లోని ఏ వన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా "జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.. అఖిలపక్షాల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. ఎన్నికల ప్రక్రియపై తమ అభ్యంతరాలను రాజకీయ పార్టీల నాయకులు సమావేశంలో వ్యక్తం చేశారు.సమావేశంలో కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు. అఖిలపక్షాల నాయకులు ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటర్ల హక్కుల అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.



# గ్యాస్ సిలిండర్లపై రూ.300 సబ్సిడీ

## సామాన్యులకు కేంద్రం మరో తీపికబురు.. నేరుగా అకౌంట్లోకి..

**మన దునియా,న్యూఢిల్లీ: అక్టోబర్ 04**

ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం పేదలకు గ్యాస్ సిలిండర్లపై రూ.300 సబ్సిడీని అందిస్తోన్న విషయం తెలిసిందే. 2016 మేలో ప్రధాని మోదీ పథకాన్ని ప్రారంభించగా..ఇప్పటివరకు 10.57 కోట్ల మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ అందించారు. సాధారణ ఎల్పీజీ కనెక్షన్ తీసుకోవాలంటే సెక్యూరిటీ డిపాజిట్, సిలిండర్ కోసం ఇతర ఛార్జీలు వసూలు చేస్తారు. కేంద్రం ఉజ్వల్ యోజన పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ స్టవ్, సిలిండర్లు అందిస్తోంది. 2025-26లో 42 కోట్ల గ్యాస్ రీఫిల్స్‌కు సబ్సిడీ అందించారు. తాజాగా ఈ స్కీమ్‌పై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో కూడా రూ.300 సబ్సిడీ అందించనున్నట్లు ప్రకటించింది. దీంతో పేదలకు ఇది శుభవార్తగా చెప్పవచ్చు.

**5 కిలోల సిలిండర్లకు కూడా సబ్సిడీ**

5 కిలోల సిలిండర్లకు సంబంధించి దామాషా పద్ధతిలో సబ్సిడీ అందించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కట్టెలు, బొగ్గు, పిడకల లాంటి వాటిపై పేదలు ఆధారపడకుండా మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రం ఉచిత గ్యాస్ కనెక్షన్‌తో పాటు సిలిండర్లపై రూ.300 సబ్సిడి అందిస్తోంది. 2016 మే1న యూపీలోని బలియాలో ఈ స్కీమ్ మోదీ స్వయంగా ప్రారంభించారు. 2020 మార్చి నాటికి 8 కోట్ల ఎల్పీజీ కనెక్షన్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఆ లక్ష్యానికి కేంద్రం చేరుకుంది. ఇక ఉజ్వల 2.0 కింద 1.6 కోట్ల కనెక్షన్లను అందించాలని నిర్ణయం తీసుకుంది. 2022 డిసెంబర్‌కు ఈ లక్ష్యం కూడా పూర్తి చేశారు. ఇప్పటివరకు ఈ స్కీమ్ ద్వారా 9.6 కోట్ల కనెక్షన్లను ఉచితంగా పేదలకు అందించారు.

**మరో 25 లక్షల కనెక్షన్ల మంజూరుకు ఆమోదం**

తాజాగా ఉజ్వల్ యోజన పథకం ద్వారా మరో 25 లక్షల కనెక్షన్లను అందించాలని



కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ పథకంలోని లబ్దిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌తో పాటు స్టవ్, సిలిండర్ అందిస్తున్నారు. తొలి సిలిండర్ ఉచితంగా ఇస్తుండగా.. ఆ తర్వాత ప్రతీ సిలిండర్ రీఫిల్లింగ్‌పై రూ.300 సబ్సిడీ అందిస్తోంది. ఉజ్వల్ యోజన వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ పథకంలో లబ్ది పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. మీకు అవసరమైన గ్యాస్ సరఫరా సంస్థను ఎంచుకోవచ్చు. రేషన్ కార్డు కలిగి ఉండాలి. అర్హులకు 18 ఏళ్లు నిండి ఉండాలి. ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలు అందించాలి. ఇక డిస్ట్రిబ్యూటర్ వద్ద కూడా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటివరకు కోట్లాదిమంది కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు. రాబోయే రోజుల్లో మరింతమందికి ఈ ప్రయోజనాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో రానున్న రోజుల్లో లబ్దిదారుల సంఖ్య పెరగనుందని చెప్పవచ్చు.

# రావులపాలెంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుతో వాహనదారులకు మెరుగైన సౌకర్యం

**ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ద్వారా ప్రమాదాల నివారణ...**

**జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తో కలిసి ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**

**మన దునియా,రావులపాలెం:అక్టోబర్ 04**

ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెం జంక్షన్లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మరియు రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావులపాలెంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ట్రాఫిక్ కు అడ్డంగా ఉన్న దుకాణాలను, భవనాలను తొలగించడం జరిగిందన్నారు. గతంలో ఇక్కడ చాలా ప్రమాదాలు జరిగి ఎంతోమంది చనిపోవడం జరిగిందన్నారు. ప్రమాదాల నివారణకు, వాహనదారుల ప్రాణాలు కాపాడటానికి కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, ఎస్సై రమేష్ ట్రాఫిక్ సిగ్నల్స్ అవసరాన్ని తన దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుచేసిన పోలీసులను, స్పాన్సర్ చేసిన అక్షరా థియేటర్స్ యజమానికి నాగమోహన్ రెడ్డిని ఆయన అభినందించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ అందరూ పాటించాలని, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనదారులు సహకరించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో సర్వీస్ రోడ్లు, డ్రైన్లు,డివైడర్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణకు సర్వీస్ రోడ్ల విస్తరణకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి భీమరావు, ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి,చిలువూరి సతీష్ రాజు,పాలూరి సత్యానందం,మేడపాటి కాసురెడ్డి,జక్కంపూడి బాలాజీ,కొప్పిశెట్టి ప్రసాద్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిజామాబాద్ జిల్లాలో అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత!

**నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం సుంకిని శివారులో మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 11 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం సుంకిని గ్రామ శివారు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 11 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ రోజు ఉదయం పోతంగల్ మండలం సుంకిని శివారులోని మంజీరా నది నుండి అనుమతి లేకుండా,అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను 03 నింపినవి,08 ట్రాక్టర్లు నింపడానికి సిద్ధంగా ఉంచినవి,మొత్తం 11 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.పక్కా సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నామని వారు తెలిపారు.పట్టుకున్న వాహనాలను కోటగిరి పోలీస్ స్టేషన్కు తరలించామని అన్నారు.అనుమతి లేకుండా ఎవరైనా ఇసుకను తరలిస్తే వారి పై కేసులు నమోదు చేస్తామని,వారి పై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

**జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం.**

**మన దునియా,ములుగు జిల్లా: అక్టోబర్ 04**

ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ములుగు ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లా పరిధిలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రజావాణి నిర్వహించాలని ఈ ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
సోమవారం
అక్టోబర్ 05, 2026

# ఉత్కంఠగా కొనసాగుతున్న రెడ్‌క్రాస్ ఎన్నికల కౌంటింగ్

**- నిజామాబాద్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ ఎన్నికల కౌంటింగ్ ఉత్కంఠగా మారింది.**

**నిజామాబాద్ జిల్లా. మన దునియా :**

నిజామాబాద్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ ఎన్నికల కౌంటింగ్ ఉత్కంఠగా కొనసాగుతోంది. నగరంలోని హరిచరణ్ మార్వాడీ విద్యాలయంలో ఆదివారం ఉదయం ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 3గంటలకు ముగిసింది. నిజామాబాద్ రెడ్ క్రాస్ కౌంటింగ్ పోలైన ఓట్లు..1,552రెడ్‌క్రాస్ సొసైటీలో మొత్తంగా 9,823మందికి ఓటింగ్ అవకాశం ఉండగా.. మధ్యాహ్నం పోలింగ్ సమయం ముగిసేనాటికి 1552 ఓట్లు పోలయ్యాయి. ఈసారి రెడ్‌క్రాస్ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగింది. 29మంది అభ్యర్థులు రెండు ప్యానెళ్లుగా విడిపోయి ప్రచారం చేశారు. రాత్రి 8గంటల వరకు కూడా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. అభ్యర్థులు, వారి మద్దతుదారులు హరిచరణ్ మార్వాడీ విద్యాలయం ఎదుట ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. పోలీసులు సైతం బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఈ టీచర్ మామూలోడు కాదు

# చిట్టీల పేరుతో కోట్లు వసూల్.. సీన్ కట్ చేస్తే..

**మన దునియా,సూర్యాపేట జిల్లా చివ్వెంల:అక్టోబర్ 04**



విద్యార్థులకు నీతి, ఆదర్శాలను బోధిస్తూ, సమాజానికి దిశానిర్దేశం చేయాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాసుల కోసం కక్కుర్తి పడ్డాడు. నమ్మకమే పెట్టుబడిగా చిట్టీలు, డైలీ కలెక్షన్ల పేరుతో కోట్లు వసూలు వసూలు చేశాడు. గురుబ్రహ్మ అని నమ్మి లక్షలాది రూపాయలు చేతిలో పెట్టిన వందలాది పేద, అమాయక ప్రజలను నట్టేట ముంచాడు. కలకలం రేపుతున్న ఈ ఘటన ఎక్కడ జరిగిందో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఏనెగంటి తండాకు చెందిన బానోత్ రాజు ప్రభుత్వ టీచర్‌గా పని చేస్తున్నాడు. ప్రస్తుతం ఆత్మకూర్ (ఎస్) మండలం శెట్టిగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. మొదట్లో ఇటుక బట్టీలు, డెయిరీ వ్యాపారాలు చేసి నష్టపోయాడు. ప్రభుత్వ ఉద్యోగం, సమాజంలో ఉన్న గౌరవాన్ని ఆసరాగా చేసుకుని, తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో చిట్టీల దందాకు తెర లేపాడు. తన భార్య అనూష సహకారంతో సూర్యాపేట రూరల్, చివ్వెంల పరిసర ప్రాంతాల్లో చిట్టీల వ్యాపారం, డైలీ కలెక్షన్లు ప్రారంభించాడు. స్థానికుల నుండి ప్రతిరోజూ రూ.2 లక్షల వరకు డైలీ కలెక్షన్లు, అప్పుల రూపంలో వసూలు చేశాడు. కొద్ది రోజుల పాటు చిట్టీల వ్యాపారం సజావుగానే సాగింది. నెలనెలా డబ్బులు వసూలు చేయడం, పాట పాడుకున్న వారికి నమ్మకంగా డబ్బులు ఇవ్వడంతో వ్యాపారం మరింత పెరిగింది. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా లక్షలాది రూపాయల విలువైన పలు చిట్టీలను ఆయన నడిపాడు. ప్రభుత్వ టీచరే కదా, ఎక్కడికి పోతాడు అనే నమ్మకంతో తోటి ఉద్యోగులు, వ్యాపారులు, అమాయక తండా ప్రజలు తమ కష్టార్జితాన్ని రాజు చేతిలో పెట్టారు.

**బాధితులు నిలదీయడంతో గుట్టురట్టు..**

చిట్టీల గడువు పూర్తికావడం, బాధితులు పెళ్లిళ్లు, ఇతర అవసరాల కోసం తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో రాజు అసలు రంగు బయటపడింది. బాధితులు తమ డబ్బుల కోసం ఒత్తిడి చేయడం ప్రారంభించడంతో ఫోన్ స్విచ్చాఫ్ చేశాడు. బాధితులకు డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ, అప్పులు ఇచ్చిన వాళ్ల ఒత్తిడి తట్టుకోలేక కుటుంబంతో సహా పరారయ్యాడు. తాము కష్టపడి దాచుకున్న సొమ్ము ఆవిరైపోవడంతో బాధితులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. "ప్రభుత్వ ఉద్యోగి కదా.. ఎక్కడికి పోతాడు అని నమ్మాం, మా పిల్లల పెళ్లిళ్ల కోసం దాచిన డబ్బును ఇలా ముంచేస్తాడనుకోలేదు" అని కొందరు బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. చివరకు బాధితులంతా కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు అందుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఆర్థిక లావాదేవీలు.. బాధితుల వివరాలు.. చిట్టీలకు సంబంధించిన లెక్కలు.. నగదు ఎక్కడికి వెళ్లిందన్న అంశాలపై ఆరా తీస్తున్నారు.

## పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత

## 9 ఎద్దులు స్వాధీనం.. ఇద్దరిపై కేసు నమోదు

**మన దునియా మంచిర్యాల జిల్లా కోటపల్లి:అక్టోబర్ 04**



మంచిర్యాల జిల్లా కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీల్లో భాగంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో మొత్తం 9 ఎద్దులను స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం కోటపల్లి పోలీస్ సిబ్బంది పరుపల్లి క్రాస్‌రోడ్డు వద్ద నాకాబందీ నిర్వహిస్తూ వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో సుమారు మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో టూ-21ь-9507 నంబర్ గల అశోక్ లేలాండ్ వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీ చేశారు. వాహనంలో 9 ఎద్దులను ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు లేకుండా, క్రూరంగా కట్టివేసి తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పశువులను తరలించేందుకు అవసరమైన చెల్లుబాటు అయ్యే పత్రాలు కూడా లేకపోవడంతో వాహనంలోని ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారిలో వాహనం డ్రైవర్ కమ్ యజమానిగా మొహమ్మద్ ముబీన్ బాబా (69), కొరుట్లకు చెందిన వ్యక్తిగా, మరో వ్యక్తి పశువులను కొనుగోలు చేసిన అబ్దుల్ హమీద్ (32), కొరుట్లకు చెందిన వ్యాపారిగా పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా పంచుల సమక్షంలో విచారణ నిర్వహించి, వారి వాంగ్మూలాన్ని నమోదు చేసిన పోలీసులు.. కోటపల్లి మండలం జనగామ గ్రామం నుంచి 9 ఎద్దులను కొనుగోలు చేసి కొరుట్లకు తరలిస్తున్నట్లు వారు తెలిపినట్లు పేర్కొన్నారు. పోలీసులు 9 ఎద్దులను స్వాధీనం చేసుకుని కోటపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఈ ఘటనపై కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో జంతువులపై క్రూరత్వ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పశువులను అక్రమంగా లేదా క్రూరంగా తరలించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కోటపల్లి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## మద్యపానంలో దేశంలోనే తెలంగాణ టాప్..!!

**మన దునియా హైదరాబాద్ అక్టోబర్ 04**

మద్యపానంలో దేశంలోనే తెలంగాణ టాప్‌లో నిలిచింది. రాష్ట్రంలో ప్రతి ఇద్దరు అడల్ట్స్‌లో ఒకరు మద్యం తాగుతున్నట్లు ఎన్ ఎఫ్ హెచ్ ఎస్-6 సర్వే రిపోర్ట్ వెల్లడించింది. 15 ఏళ్లు పైబడిన పురుషుల్లో 43.9% మంది డ్రింక్ చేస్తున్నారని, ఇది జాతీయ సగటు కంటే (18.9%) డబుల్ అని పేర్కొంది. పట్టణాలతో (36.3%) పోలిస్తే గ్రామాల్లోనే (46.6%) మద్యం తాగేవారు అధికమని తెలిపింది. రాజస్థాన్ (42.2%), ఛత్తీస్‌గఢ్ (38.3%) 2, 3 స్థానాల్లో ఉన్నాయి.



## మద్యపానంలో దేశంలోనే తెలంగాణ టాప్..!!

**మన దునియా హైదరాబాద్ అక్టోబర్ 04**

మద్యపానంలో దేశంలోనే తెలంగాణ టాప్‌లో నిలిచింది. రాష్ట్రంలో ప్రతి ఇద్దరు అడల్ట్స్‌లో ఒకరు మద్యం తాగుతున్నట్లు ఎన్ ఎఫ్ హెచ్ ఎస్-6 సర్వే రిపోర్ట్ వెల్లడించింది. 15 ఏళ్లు పైబడిన పురుషుల్లో 43.9% మంది డ్రింక్ చేస్తున్నారని, ఇది జాతీయ సగటు కంటే (18.9%) డబుల్ అని పేర్కొంది. పట్టణాలతో (36.3%) పోలిస్తే గ్రామాల్లోనే (46.6%) మద్యం తాగేవారు అధికమని తెలిపింది. రాజస్థాన్ (42.2%), ఛత్తీస్‌గఢ్ (38.3%) 2, 3 స్థానాల్లో ఉన్నాయి.



# అడవులను కాపాడాల్సిన రేంజర్ సత్యనారాయణ అవినీతి తిమింగళం బట్ట బయలు

**పోలవరంలో టిడీపి నాయకులు అండతో ఫారెస్ట్ భూమి ఆక్ర మించిన పేదలు**

**ఫారెస్ట్ భూమి ఆక్ర మించటానికి రేంజర్ సత్యనారాయణ అవినీతి అక్రమాలే కారణం అంటున్న టిడిపి నాయకులు**

**మన దునియా,నూజివీడు,చాట్రాయి:అక్టోబర్ 04**





ఏలూరు జిల్లా చాట్రా యి మండలం పోల వరం ఫారెస్ట్ భూమిని వందలాది మంది పేదలు శని వారం టిడీపి నాయకులు మరిడి వెంకటే శ్వరా వు ( చిట్టిబాబు) పోతనపల్లి గ్రామ టిడీపి అధ్యక్షుడు దారావతు భాస్కర రావు, తుమ్మలపల్లి సుధాకర్ ఆద్వర్యం లోకత్తులు ,గొడ్డళ్లు,పోట కత్తులతో వచ్చి తుప్పలు,పెద్దపెద్ద చెట్లు నరికి ఆక్రమిం చారు. వారిని నిలువ రించటానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అదికారు లు రేంజర్ సత్యనారా యణ చాట్రాయి పోలీ సులతో వచ్చి అడ్డుకు నేందుకు ప్రయత్నిం చారు. పేదలు ఏమా త్రం వెనుకడుగు వే యకుండా,ఈ ఫారెస్ట్ భూములను సాగు చేస్తున్న వారి పై ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలపాలని రేంజర్ సత్యనారాయ ణను ప్రజలునిలదీశారు. సమాదానం చెప్ప లేని రేంజర్ సత్యనా రాయణ చెట్లు నరిక వద్దంటూ అడ్డాగా నిలబడి నన్ను నరికి అప్పుడు చెట్టు నర కండి అంటూ అడ్డు కొనే ప్రయత్నం చేసా రు.కానీ అంతలో టిడీ పి నాయకులు మరిడీ చిట్టిబాబు కల్పించు కుని,ఈ గ్రామంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అదికారులువ్యవహరస్తున్న తీరుపై పేదల కు కడుపుమండిం దనీ, ఎకరాలు ఎక రా లు ఆక్రమించిన వారి నుంచి వేలాది రూపా యలుతీసుకుంటూ,ఇదే ఫారెస్ట్ భూముల్లో బోర్లు, వేసుకున్నార ని,గత రెండు సంవ త్సరాలలో రెండు ఎకరాలు ఆక్రమించిన రైతు ఐదు ఎకరాలకు, మూడు ఎకరాల రైతు పది ఎకరాల ఫారెస్ట్ భూములను స్వాధీ నం చేసుకున్నా నిలు వరించ లేక పోవటా నికి కారణం ఒక ప్పుడు డిఆర్ఓ గా ఉన్న సత్యనారా యణ అనే అధికారి నేడు రేంజర్ గా విధు లు నిర్వహిస్తూ తన ఆదాయాన్ని వదులు కోలేకఎకరంమొక్కజొన్నపంటకుఐదువేలు,బోరు వేస్తే 50వేలు తీసుకుంటున్నారని విమర్శించారు. పేదలంరూ ఒకే మాట చెపుతున్నారు. ఇప్పటివరకు ఫారెస్ట్ భూములనుసాగుచేస్తూ,రేకుల షేడ్లు నిర్మించు కొన్న వారి భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి లేదంటే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఎకరం భూమి సాగు చేసు కుంటామని, ఫారస్టు పోలీసులు ఎన్ని కేసులు పెట్టుకున్నా ఎదుర్కోంటామని కరాఖండిగా చెప్పా రు. ఫారస్టు, పోలీసు లు వచ్చి కూడాఉద్య మకారులనుఅడ్డుకోలేకపోయారు. ఈ కార్యక్రమంలో పోలవరం టిడీపి అధ్యక్షుడు బిలుగూది జయరాజు, ఆర్ విజ యరాజు,బిలుగూది చందు,కంపచాటి మణికంఠ తదిత రులు నాయకత్వం వహించారు.

మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
సోమవారం
అక్టోబర్ 05, 2026

# జిల్లాలో బెల్ట్ షాపుల దందా 'మూడు బాటిళ్లు.. ఆరు కాసులు'గా తయారైంది

**అబ్కారిశాఖ అధికారు ల అండదండలతో రెచ్చిపోతున్న మద్యం మాఫియా గల్లిగల్లికో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తోంది.**

జిల్లాలో బెల్ట్ షాపుల దందా 'మూడు బాటిళ్లు.. ఆరు కాసులు'గా తయారైంది. అబ్కారిశాఖ అధికారు ల అండదండలతో మద్యం షాపులు.

ఆర్మూర్. మండలంలోని అన్ని గ్రామాల్లో.

- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- ఇచ్చట మద్యం అన్ని రకాల మద్యం అమ్మబడును.



**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

జిల్లాలో బెల్ట్ షాపుల దందా 'మూడు బాటిళ్లు.. ఆరు కాసులు'గా తయారైంది. అబ్కారిశాఖ అధికారు ల అండదండలతో రెచ్చిపోతున్న మద్యం మాఫియా గల్లిగల్లికో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తోంది. మంచినీళ్లు దొరకని షాపులు ఉన్నాయంటే అతిశయో క్తికాదు గానీ, మద్యం దొరకని చోటంటూ లేకపోవడం గమనార్హం. నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లోనూ కావలసినంత మద్యం దొరుకుతోంది. వైన్, బార్ షాపుల్లో సమయసారిణి ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్టు షాపుల్లో మాత్రం 24 గంటలు అందుబాటులో ఉంటోంది. సామాన్యులు పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు.

**వైన్ షాపులకు అనుబంధంగా...**

మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండడంతో వైన్‌షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 30 చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయంటే అతిశయోక్తికాదు. తమ టార్గెట్లు చేరుకొనేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించే లా వైన్ షాపుల నిర్వాహకులే ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వైన్ షాపుల నుంచి ఎమ్మార్పీాధరలకు కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు ఒక్కో క్వార్టర్‌పై 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. పల్లెల్లో ఎక్కడ చూసినా ప్రతి వాడలో కనీసం 10 వరకు బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి. బెల్టు షాపుల కారణంగా గ్రామాల్లోని వైన్ షాపుల్లో కూడా గణనీయంగా మద్యం అమ్మకాలు నమోదవుతున్నాయి. పట్టణాల్లో ఒక్కో వైన్ షాపులో సగటున రోజు 5 లక్షల రూపాయల వరకు అమ్మకాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

**అక్రమంగా సిట్టింగ్‌లు..**

బెల్ట్ షాపుల్లో అక్రమంగా సిట్టింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తూ మందు బాబులను ఆకట్టుకుంటున్నారు. రెస్టారెంట్ మాదిరిగా అప్పటికప్పుడు ఆహార పదార్థాలు తయారు చేస్తూ నిర్వాహకులు అందజేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బెల్ట్ షాపుల్లో చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లేట్, తదితర ఆహార పదార్థాలను అందుబాటులో పెడుతున్నారు. విచ్చల విడిగా బెల్ట్ షాపులు, వైన్ షాపుల్లో సిట్టింగ్ కారణంగా బార్ అండ్ రెస్టారెంట్లలో గిరాకీలు పడిపోయాయి. దీంతో కోట్ల రూపాయలు ఫీజులు చెల్లిస్తూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఏర్పాటు చేస్తున్న బార్లకు నష్టం వాటిల్లుతుందని యజమానులు వాపోతున్నారు. నిజామాబాద్ జిల్లాలో 8 బార్ అండ్ రెస్టారెంట్లు, 63 వైన్ షాపులు ఉన్నాయి. వైన్ షాపుల్లో ఎక్కడ చూసినా అమ్మకాలు రోజురోజుకూ పెరుగుతుండగా, బార్‌లలో విక్రయాలు క్రమంగా పడిపోతున్నాయి.

**ఎక్సైజ్‌శాఖ చర్యలు శూన్యం..**

విచ్చల విడిగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతుండగా అబ్కారీశాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతోనే అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించుకో వడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నిర్లిప్తతతో మద్యం కల్తీ కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బెల్టు షాపుల్లో మద్యం కల్తీ విపరీతంగా జరుగుతున్నట్లు ఆరోపణలు న్నాయి. కల్తీ మద్యం కారణంగా ప్రజలు ఆనారోగ్యాల భారిన పడే ప్రమాదం ఉంది. అయినా సరే అధికారులు పట్టించుకున్న పాపాన పోవ డం లేదు. పైగా వైన్ షాపులు, బెల్టు షాపుల నుంచి నెలవారీ మామూళ్లు అందుకుంటున్నారని బహిరంగ ప్రచారం జరుగుతోంది.

# తెలంగాణలో భారీ వర్షాలు..

## పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్..

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 04**

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలలో సోమవారం ఉదయం 8:30 గంటల వరకు ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారికంగా హెచ్చరిక జారీ చేసింది.బి వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల కారణంగా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో పాటు వర్షాలు పడే సూచనలు ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు.

**భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం సహా పలు జిల్లాలకు యెల్లో అలర్ట్**

భారీ వర్షాల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల తదితర జిల్లాలకు వాతావరణ శాఖ 'యెల్లో అలర్ట్' జారీ చేసింది. ఈ జిల్లాల్లోని ప్రజలు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు.

**గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు: ప్రజలకు, రైతన్నలకు హెచ్చరిక**

వర్షాలతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది. ఈదురుగాలుల కారణంగా చెట్లు విరిగపడే అవకాశం ఉన్నందున ఎలక్ట్రిక్ పోల్స్, చెట్ల కింద నిలబడవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల్లో ఉండే రైతులు, కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**అక్టోబర్ 5, 6 తేదీల్లోనూ కొనసాగనున్న వర్షాలు**

కేవలం సోమవారమే కాకుండా, అక్టోబర్ 5 మరియు 6 తేదీల్లో కూడా తెలంగాణవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రానున్న రెండుమూడు రోజుల పాటు రాష్ట్రంలో వాతావరణం ఇలాగే మేఘావృతమై ఉంటుందని వెల్లడించింది.




# ప్రభుత్వ జీవో 93 ను తక్షణం వెనక్కి తీసుకోవాలి

## ట్రస్మా సమావేశంలో తీర్మాణం

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ కోసం.. ప్రైవేట్ స్కూళ్లను మూసివేయాలంటూ ఇచ్చిన జీవో 93 తక్షణ వెనక్కి తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం డిమాండ్ చేసింది. నిజామాబాద్ ట్రస్మా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా.. ట్రస్మా రా ష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు ప్రభుత్వానికి పలు డిమాండ్లు పెట్టారు. రాజ్యాంగ విరుద్ధంగా జారీ చేసిన జీవో 93ను వెనక్కి తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ స్కూళ్ల టీచర్లకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, హెల్త్ కార్డులు ఇవ్వాలని తిర్మాణం చేశారు. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలపై వేధింపులు మానుకోవాలని కోరారు. ప్రైవేట్ స్కూల్ టీచర్లకు రక్షణ కల్పించాలని, అందుకు కావాల్సిన చట్టం చేయాలని కోరారు. ఈ డిమాండ్లతో ప్రభుత్వం పెద్దలను

**.సిబిఐ మాజీ జేడి లక్ష్మినారాయణ చేతుల మీదుగా ఉత్తమ**

**ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానం**

ట్రస్మా నిజామాబాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. నగర బైపాస్ రోడ్డులోని గల పైడి కన్వెన్షన్ హాల్లో అదివారం ట్రస్మా అధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం-2025 కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ అడిషనల్ డీజీపీ, మాజీ జాయింట్ డైరెక్టర్ (సి.బి.ఐ) వి.వి. లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు (అడ్వకేసీ) ఎన్ ఐ ఎస్ ఏ శినేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్‌రిడాక్టర్ జె.ఎస్. పరంజ్యోఫి, ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వై. శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు ఎస్ యాదగిరి, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం-2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అడిషనల్ డీజీపీ, ఎక్స్ జాయింట్ డైరెక్టర్ సి.బి.ఐ వి.వి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ఉత్తమ విలువలతో కుడిన విద్యా బోధన ఫలితాలను ఇస్తుందని అన్నారు. విద్యార్థులకు చదువు తో సాంకేతిక అంశాలను కుడా జోడించి విధ్య బోదన జరుగాలని అన్నారు. నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్ ఉపాధ్యక్షులు డాక్టర్ జె.ఎస్. పరంజ్యోఫి... ఉపాధ్యాయులను ఉద్దేశించి.మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసిస్తూనే ఉపాధ్యాయులు ఎలా విధులు నిర్వహిస్తున్నారు ఎలా చేయాలి, ఇలా ముందుకు వెళ్లాలి అందులో మెలకువలను వారికి క్లుప్తంగా వివరించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం-2025 అవార్డులను శాలువాతో సత్కరించి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. మొత్తంగా 156 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి జయసింహ గౌడ్, రాష్ట్ర అడ్వైజర్ మోహన్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ రమేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామారావు, నిజామాబాద్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు నిత్యానందం, ప్రధాన కార్యదర్శి అరుణ్, జిల్లా కోశాధికారి మధు, పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ కోసం.. ప్రైవేట్ స్కూళ్లను మూసివేయాలంటూ ఇచ్చిన జీవో 93 తక్షణ వెనక్కి తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం డిమాండ్ చేసింది. నిజామాబాద్ ట్రస్మా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా.. ట్రస్మా రా ష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు ప్రభుత్వానికి పలు డిమాండ్లు పెట్టారు. రాజ్యంగ విరుద్ధంగా జారీ చేసిన జీవో







93ను వెనక్కి తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ స్కూళ్ల టీచర్లకు డబుల్ బెడ్ రూం ఇళు ,, హెల్త్ కార్డులు ఇవ్వాలని తిర్మాణం చేశారు. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలపై వేధింపులు మానుకోవాలని కోరారు. ప్రైవేట్ స్కూల్ టీచర్లకు రక్షణ కల్పించాలని, అందుకు కావాల్సిన చట్టం చేయాలని కోరారు. ఈ డిమాండ్లతో ప్రభుత్వం పెద్దలను కలుస్తామన్నారు...

# రాఘవపూర్‌లో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

**నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా హరీష్ రావు ఏం చేస్తున్నారు? పూజల హరికృష్ణ**

**మన దునియా,రాఘవపూర్:అక్టోబర్ 04**

సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులను సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఏళ్ల తరబడి సిద్దిపేటను తన రాజకీయ అడ్డాగా చెప్పుకున్న హరీష్ రావు.. ఇప్పుడు నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఎక్కడ ఉన్నారని పూజల హరికృష్ణ ప్రశ్నించారు. ప్రజలు ఎన్నుకున్న నాయకుడిగా నియోజకవర్గంలో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత హరీష్ రావుపై ఉందన్నారు.' 'నియోజకవర్గాన్ని విడిచిపెట్టి ఏం చేస్తున్నారు హరీష్ రావు? ప్రజల సమస్యలు మీకు కనిపించడం లేదా? గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కోసం ప్రజలు ఎదురుచూస్తుంటే.. మీరు మాత్రం ప్రజలకు దూరంగా ఉండటం ఎందుకు?" అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకత్వమే నిజమైన నాయకత్వమని, ప్రజల కష్టాల్లో వారికి అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పూజల హరికృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుర్రం అంజిరెడ్డి, మైనారిటీ జిల్లా చైర్మన్ రషద్, వాహబ్, కొడారి మల్లారెడ్డి, రిక్కల మహేందర్ రెడ్డి, టీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ బుస్స రాజశేఖర్, చోట అజ్మత్, అతిఫ్, రాఘవపూర్ సర్పంచ్ పద్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కంతుల వెంకటేష్, వార్డు సభ్యులు సురేష్, శంకర్ కుమార్, తిరుపతి, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల వెంకటి, మండల నాయకులు గ్యార రవి, రఘుపతి, బుగ్గ రాజు, నవీన్, సంయోద్దీన్, రామచంద్రం తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
సోమవారం
అక్టోబర్ 05, 2026

# ఎమ్మెల్యే వేధింపులు.. ఆత్మహత్యాయత్నం

- కొండయ్యపల్లి సర్పంచ్ ఆత్మహత్యాయత్నం..
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వేధిస్తున్నారని ఆరోపణలు.. ఆస్పత్రికి తరలింపు

**మన దునియా,కరీంనగర్ జిల్లా:అక్టోబర్ 04**

గంగాధర మండలం కొండయ్యపల్లి సర్పంచ్ మల్యాల తిరుపతి అలియాస్ వినయ్ సాగర్ ఆదివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు సమీపంలో క్రిమిసంహారక మందు తాగినట్లు సమాచారం.వెంటనే స్పందించిన స్థానికులు ఆయనను కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.తనను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గంగాధర మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సర్పంచులు వేధిస్తున్నారని, అవమానాలకు గురిచేస్తున్నారని, తనపై అక్రమ కేసులు పెట్టించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తిరుపతి ఆరోపించినట్లు తాజా నివేదికలు పేర్కొన్నాయి. ఈ ఘటనకు దారితీసిన పూర్తి కారణాలు, సర్పంచ్ చేసిన ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారన్నది తెలియాల్సి ఉంది. సంబంధిత ఎమ్మెల్యే లేదా ఇతరుల అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది.

# నిర్లక్ష్యానికి నిలయంగా పల్లె ప్రకృతి వనం

## పిచ్చి చెట్లు ముళ్ళకంపమయంగా మారిన వనం

**మన దునియా, వాజేడు ,అక్టోబర్ 4**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అహల్లాద కర ప్రశాంతమైన వాతావరణాన్ని అందించాలని ఉద్దేశంతో లక్షలాది రూపాయలు ప్రజాధనం తో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం అధికారులు సర్పంచ్ సెక్రెటరీ అలసత్వం వల్ల రూపురేకలు కోల్పోయింది ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు ముళ్ళ పొదలతో అడవిని తలపిస్తున్న తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతుంది

**ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరే**

గ్రామస్తులకు సాయంత్రం వేళలో సేద తీర్చుకోవడానికి పిల్లలు ఆడుకోవడానికి ఉపయోగపడుతున్న ఈ వనంలో ఇప్పుడు అడుగుపెట్టలేని పరిస్థితి నెలకొంది నాటిన మొక్కలు సగం నీరు లేక ఎండి పోగా మిగిలిన భాగాన్ని పిచ్చి చెట్లు ముళ్ళకంపలు కట్టేశాయి సరైన నిర్వహణ పర్యవేక్షణ లేకపోవడంతో లక్షల రూపాయల నిధులు బూడిదలో పోసిన పన్నీరుగా మారాయని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు పాయింట్ వాకింగ్ ట్రాక్లు లేకుండా పిచ్చి మొక్కలతో నిండిపోయాయి పిచ్చి చెట్లు దట్టంగా పెరగడంతో విష సర్పాలు క్రిమి కీటకాలకు నిలయంగా మారింది సాయంత్రం పూట అటువైపు వెళ్ళాలంటే గ్రామస్తులు పిల్లలు భయానక వాతావరణం ఏర్పడింది

**వెంటనే బాగు చేయాలి స్థానికుల డిమాండ్**

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పల్లె ప్రకృతి వనంలో పెరిగిన పిచ్చి చెట్లను ముళ్లపొదలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు మొక్కలకు నిత్యం నీరు అందించేలా నీటి సదుపాయాన్ని పునరుద్ధరించి వనాన్ని శు భ్రం చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు





# 'మద్దతు' మాకొద్దు.. మార్కెట్ ధరే ముద్దు!

**మన దునియా,నిజామాబాద్:అక్టోబర్ 04**

నిజామాబాద్: ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర, బోనస్ కంటే బహిరంగ మార్కెట్‌లో మెరుగైన ధర లభిస్తుండటంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులు ఆసక్తి చూపడం లేదు.ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వరి ఉత్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో ధాన్యానికి డిమాండ్ పెరగడం, దానికి అనుగుణంగా మార్కెట్ ధరలు పెరగడం రైతులకు కలిసొస్తోంది. సన్న రకాల ధాన్యానికి క్వింటాల్‌కు రూ.3,300 నుంచి రూ.3,500 వరకు ధర లభిస్తుండటంతో రైతులు ప్రైవేటు వ్యాపారుల వైపు మొగ్గు చూపుతున్నారు.

**మద్దతు ధర ఉన్నా.. మార్కెట్ వైపే రైతులు**

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చేలా ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్న రకాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించింది. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో ప్రభుత్వం ప్రకటించిన ధర కంటే అధికంగా ధర లభిస్తుండటంతో రైతులు కొనుగోలు కేంద్రాల వైపు చూడటం లేదు. ప్రస్తుతం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో వరి సాగు విస్తీర్ణం సుమారు 7.50 లక్షల ఎకరాలు ఉంది. ఇందులో నిజామాబాద్ జిల్లాలో 4.30 లక్షలు, కామారెడ్డి జిల్లాలో 3.20 లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. ఈ సీజన్‌లో సుమారు 15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో భారీగా ధాన్యం మార్కెట్‌కు రానుంది.

**ధర పెరిగి.. దారి మారింది!**

ఇప్పటివరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూసే రైతులు.. ఈసారి మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్నారు. స్థానికంగా వ్యాపారులు నేరుగా రైతుల వద్దకు వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తుండటం, పొలం లేదా కల్లాల వద్దే పంటను తీసుకోవడం, వెంటనే చెల్లింపులు చేయడం వంటి అంశాలు రైతులను ఆకర్షిస్తున్నాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలంటే నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం, తూకం, రవాణా తదితర ప్రక్రియలను రైతులు పూర్తి చేయాల్సి ఉంటుంది. అదే ప్రైవేటు వ్యాపారుల వద్ద విక్రయిస్తే ప్రక్రియ త్వరగా పూర్తవుతుండటంతో సమయం, రవాణా ఖర్చులు కూడా తగ్గుతున్నాయని రైతులు చెబుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో ధర ఎక్కువగా ఉన్నప్పుడు బోనస్ కోసం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం ఏముందని రైతులు భావిస్తున్న పరిస్థితి నెలకొంది.

**బోనస్‌ను మించిన మార్కెట్ ధర**

ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ఏ-గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461గా ఉంది. దీనికి సన్న రకాల ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ కలిపితే క్వింటాల్‌కు రూ.2,961 వరకు లభించే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ధరలు పెరగడంతో ఈ బోనస్ ఆకర్షణ తగ్గింది. ప్రస్తుతం సన్న రకాల ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులు క్వింటాల్‌కు రూ.3,300 నుంచి రూ.3,500



వరకు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వ్యాపారులు కూడా నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ధాన్యానికి ఇదే స్థాయిలో డిమాండ్ కొనసాగుతుందన్న అంచనాతో కొందరు రైతులు వెంటనే మొత్తం పంటను విక్రయించకుండా మార్కెట్ పరిస్థితులను గమనిస్తున్నారు. మరికొందరు వ్యాపారులు అందించే ధరను బట్టి కల్లాల వద్దే ధాన్యాన్ని విక్రయిస్తున్నారు.

**కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఎంత వస్తుందో?**

బహిరంగ మార్కెట్‌లో ధరలు అనుకూలంగా ఉండటం ప్రభుత్వానికి కొత్త సవాలుగా మారుతోంది. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు రావాలని అధికారులు కోరుతున్న సమయంలో.. మార్కెట్ ధరలు వారిని ప్రైవేటు వ్యాపారుల వైపు మళ్లిస్తున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర, బోనస్ కంటే మార్కెట్‌లో ధరలు అధికంగా ఉన్నప్పుడు ప్రభుత్వ కొనుగోలు విధానం ఏ మేరకు ప్రభావం చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ఎంత మొత్తంలో ధాన్యం వస్తుందనేది కూడా కీలకంగా మారింది.

**ధరలు ఇలాగే కొనసాగుతాయా?**

ధాన్యం ధరలు పెరగడం రైతులకు సానుకూల పరిణామమే. పంటకు గిట్టుబాటు ధర లభిస్తే రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుంది. అయితే ప్రస్తుతం ఉన్న ధరలు ఇదే స్థాయిలో కొనసాగుతాయన్న హామీ లేదు. కోతలు వేగం పుంజుకుని మార్కెట్‌కు భారీగా ధాన్యం రావడం ప్రారంభమైతే ధరల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. అదే జరిగితే ప్రస్తుతం లభిస్తున్న ధరలు తగ్గుతాయా? లేక ధాన్యానికి ఉన్న డిమాండ్‌తో ధరలు ఇదే స్థాయిలో కొనసాగుతాయా? అనేది కీలకంగా మారనుంది. ప్రస్తుతం రైతులతో పాటు వ్యాపారులు, అధికారులు కూడా ధాన్యం మార్కెట్‌కు వచ్చే పరిమాణం, ధరల కదలికలపై దృష్టి సారించారు.

# పిల్లర్ల దశలోనే ఆగిపోయిన నిర్మాణం - పట్టించుకోని అధికారులు సర్పంచ్





**మన దునియా, వాజేడు ,అక్టోబర్ 4**

గ్రామీణ ప్రాంతాల్లో పాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రారంభించిన నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం నానుడికి గురైంది నిర్మాణం ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా పనులు కేవలం పిల్లర్ల దశలోనే ఆగిపోవడంతో నిధులు వృధా అవ్వడమే కాకుండా గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి

**అస్తవ్యస్తంగా పాలన**

ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్యకల్పాలు హత్య భవనంలో సరైన సౌకర్యాలు లేని పాత గదిలో కొనసాగుతున్నాయి వర్షాకాలంలో భవనం కారడం రికార్డులు దాచుకోవడానికి స్థలం లేకపోవడంతో పాలన వ్యవహారాలు సరిగా సాగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సర్పంచ్ మరియు ప్రజలు కూర్చోవడానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్నారు

**తుప్పు పడుతున్న ఐరన్ ఎండకు**

**ఎండుతున్న పిల్లర్లు**

లక్షలాది రూపాయలు అంచనా తో మంజూరైన ఈ భవనాన్ని కి సంబంధించిన పునాదులు తవ్వి పిల్లర్లు మాత్రమే లేపారు ఆ తర్వాత పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో వేసిన పిల్లర్లు ఎండకు వర్షానికి నాని బలహీనత పడుతున్నాయి అందులో వాడిన ఇనుప రాడ్లు తుప్పు పడుతున్నాయి భవనం ఆగిపోవడానికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? లేక ప్రభుత్వం నుంచి బిల్లులు మంజూరు కాకపోవడం? అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు

**తక్షణమే స్పందించాలి**

క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలించి ఉన్నత అధికారులు జిల్లా



కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు తక్షణమే ఆగిపోయిన భవనాన్ని నిర్మాణ పనులు నిధులు మంజూరు చేసి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు

# రెడ్క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి

**మన దునియా నిజామాబాద్**

**జిల్లా ప్రతినిధి:**

.మొత్తం 1,552 ఓట్లు పోలవగా.. ఇందులో 1,492 ఓట్లు చెల్లుబాటయ్యాయి. మరో 60 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి. 29 మంది అభ్యర్థులు పోటీ పడిన ఈ ఎన్నికల్లో 15 మంది మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. మేనేజింగ్ కమిటీ సభ్యులుగా 15 మంది అభ్యర్థులు విజయం సాధించారు. ఎన్నికల అధికారిక ఫలితాల ప్రకారం.. ఈ. సీనా నాయక్ 794 ఓట్లుబి. ఆంజనేయులు 793 ఓట్లుదీకొండ యాదగిరి - 785 ఓట్లుమల్లెపుల జగన్మోహన్ గౌడ్ - 783 ఓట్లుబగుల రంజిత్ సింగ్ - 759 ఓట్లుపోతంకర్ లక్ష్మీనారాయణ 755 ఓట్లుచౌహాన్ బాలాజీ 749 ఓట్లుకార్పే రవీందర్ 749 ఓట్లుఎ. రవీందర్ 746 ఓట్లుయెండల సుధాకర్ 743 ఓట్లు కొండ సత్య ప్రసాద్ 742 ఓట్లుసుధాకర్ 734 ఓట్లుజెస్సు అనిల్కుమార్ - 730 ఓట్లుకెంపుల నాగరాజు - 728 ఓట్లుపద్మ సుభాష్ 728 ఓట్లు




Name of the Society: IRCS, Nizamabad.
For the post of: M.C. Member
Date: 04/10/2026

| Sl No. | Admn.No. | Name of the Candidate | No. of valid Vote Secured | REMARKS of the Election Officer |
|---|---|---|---|---|
| 1 | 2240 | E. Seena Naik | 794 | Elected |
| 2 | 7076 | B.Anjaneilu | 793 | Elected |
| 3 | 7196 | Deekonda Yadagiri | 785 | Elected |
| 4 | 7612 | Mallepula Jagan Mohan Goud | 783 | Elected |
| 5 | 7650 | Bagula Ranjit Singh | 759 | Elected |
| 6 | 7632 | Pothankar Laxminarayana | 755 | Elected |
| 7 | 7723 | Chowhan Balaji | 749 | Elected |
| 8 | 2403 | Karpe Ravinder | 749 | Elected |
| 9 | 1043 | A.Ravinder | 746 | Elected |
| 10 | 7824 | Yendala Sudhakar | 743 | Elected |
| 11 | 2019 | Konda Satya Prasad | 742 | Elected |
| 12 | 2455 | Sudhakar | 734 | Elected |
| 13 | 115 | Jessu Anilkumar | 730 | Elected |
| 14 | 7870 | Kempula Nagaraju | 728 | Elected |
| 15 | 7689 | Padma Subhash | 728 | Elected |
| 16 | 7743 | Mujja Lakshman Rao | 716 | Defeated |
| 17 | 9475 | Bairi Vijaya Sagar | 702 | Defeated |
| 18 | 7676 | Bachaboidi Gangakishan | 699 | Defeated |
| 19 | 8233 | Minki Venugopal | 696 | Defeated |
| 20 | 7714 | Kulkarni Ramesh Babu | 695 | Defeated |
| 21 | 456 | N.Krishna | 687 | Defeated |
| 22 | 7325 | Purushotham Reddy.P | 686 | Defeated |
| 23 | 234 | D.Venkatesham | 684 | Defeated |
| 24 | 7377 | Rajuladevi Ravinath | 671 | Defeated |
| 25 | 6718 | Dolla Rajeswer Reddy | 664 | Defeated |
| 26 | 2405 | Neeradi Venkateshwarlu | 661 | Defeated |
| 27 | 4261 | Gunnala Venkatesh Goud | 659 | Defeated |
| 28 | 5945 | M. Srinivas | 652 | Defeated |
| 29 | 7007 | Saidhu Ramesh | 620 | Defeated |

Total No. of Valid Votes : 1492
Total No of rejected votes : 60

మన దునియా
RNI Number TELTEL/2023/85680
Our News Our World
మన అక్షరం - మన ప్రపంచం

సోమవారం
అక్టోబర్ 05, 2026

# జనాల్లోకి చిరుతలు





### భయాందోళనలో ప్రజలు

### రహదారులపై సంచారం..

### “ పలు గ్రామాల్లో పశువులపై దాడులు

### “పొలాలకు వెళ్లేందుకు

### జంకుతున్న అన్నదాతలు

**ఉమ్మడి జిల్లాలో చిరుత పులుల సంచారం ప్రస్తుతం సర్వసాధారణంగా మారిపోయింది. ఒకప్పుడు అడవికి మాత్రమే పరిమితమైన చిరుత పులులు నేడు దర్జాగా జనాల్లోకి వస్తున్నాయి. గ్రామాల శివారులో ప్రధాన రహదారులపై చిరుత పులుల సంచారంతో ప్రజలు బెంబేలె త్తుతున్నారు. రాత్రి పూట బయటకు వెళ్లాలంటే అటవీ ప్రాంత శివారు రైతులు భయంతో వణికిపోతున్నారు.**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి‘:**

కామారెడ్డి పులిలు భయం భయం: ఉమ్మడి,నిజామాబాద్ జిల్లాలో చిరుత పులుల సంచారం పెరిగిపోతుంది. వ్యవసాయ భూములు, ఇళ్ల మధ్య చిరుతలను చూసి ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. పశువుల కొట్టాలపై దాడులు చేసి ఆవులు, గేదెలు, మేకలను చంపుకుని తిని ఆకలి తీర్చుకుంటున్నాయి. ఇటీవల చిరుత పులుల సంచారం ఎక్కువ కావడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. అడవిలో ఉండాల్సిన చిరుతలు జనాల్లోకి వస్తున్నాయి. అడవులు ఆనుకుని ఉన్న గ్రామాలు మాత్రమే కాకుండా ఇతర గ్రామాల్లో సైతం చిరుతలు సంచరిస్తున్నాయి. వ్యవసాయ పొలాలకు ఆనుకుని ఉన్న ఇళ్ల వద్ద కొందరు రైతులు పశు వులతాజాగా మోపాల్, గాంధారి బైరాపూర్, మండలంలో..మోపాల్ మండలం మోతీరాం నాయక్ తండా నుంచి కాల్పోల్ వెళ్లే దారిలో శుక్రవారం కొందరికి చిరుత కనిపించింది. దీంతో భయాందోళనలకు గురైన వారు వెంటనే సమీప గ్రామాల ప్రజలకు అలర్ట్ చేశారు. ఆటవీశాఖ అధికారులు సైతం మోపాల్‌కోసం ప్రత్యేకంగా షెడ్లు వేసుకుంటున్నారు.వాటిని చూస్తున్న చిరుతలు పశు వులపై దాడులకు పాల్పడుతున్నాయి. అలాగే వ్యవసాయ పొలాలు, అటవీ ప్రాంతాల్లో మేతకు తీసుకెళ్లిన పశువులపై దాడులకు పాల్పడుతున్నాయి. చిరుతపులుల సంచారం.. పశువులపై వరుస దాడుల నేపథ్యంలో వ్యవసాయ పనులు చేసుకునే రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అడవికి పక్కనే ఉన్న వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లేందుకు జంకుతున్నారు.ఉమ్మడి జిల్లాలో వరుస దాడులుఈ ఏడాది మొదట్లో తాడ్వాయి మండలంలోని ఎర్రపహాడ్, పల్లెగడ్డ తండా, కన్కల్, మోతె శివారులోగ్రామాన్ని సందర్శించారు. ప్రస్తుతానికి ఒంటరిగా రాత్రివేళల్లో బయటకు రావొద్దని.. అత్యవసరమైతే తప్ప అటవీప్రాంతం వైపు వెళ్లవద్దని అధికారులకు సూచించారు. జూలైలో ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డి గూడెంలో ఓ పౌల్ట్రీఫాం సమీపంలో చిరుత సంచరించినట్లుగా సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యింది.చిరుతలు పశువులపై దాడులు చేశాయి. మే 19న జుక్కల్ మండలం బంగారుపల్లి గ్రామంలోపశు వుల పాకపై చిరుత దాడిలో ఓ గేదె మృతి చెందింది. ఆగస్ట్ 31న నాగిరెడ్డిపేట మండలం వెంకంపల్లి గ్రామ శివారులో ఓ రైతు పొలం వద్దకు వెళ్తుండగా చిరుత కనిపించడంతో గ్రామస్తులకు సమాచారం ఇచ్చాడు. గత నెల 25న జుక్కల్ మండలం వజ్రాఖండి గ్రామ శివారులో చిరుత పాదముద్రలు లభించాయి.ఈ నెల 3న పిట్లం మండలం చిల్లర్గి గ్రామ శివారులో చిరుత దాడిలో లేగదూడ మృతి చెందింది. గతంలో అడవిలో తాగడానికి సెలయేర్లు, కుంటలు పుష్కలంగా ఉండేవి. అవి ఉండేందుకు దట్టమైన పొదలు ఉండేవి. గ్రామాల్లో 10 శాతం భూమి పశువుల మేతకు ఉండటంతో మనుషులు అడవిలోకి వెళ్లేవారు కాదు. ప్రస్తుతం ఈ వసతులు అడవిలో లేకుండా పోయాయి. అక్రమ వేటతో అడవిలో చిరుతలకు ఆహార జంతువులు తగ్గిపోయాయి. మేత భూములు కబ్జాలకు గురై పశు వుల కాపరులు అడవిలోకి వెళ్లడంతో చిరుతలు అడవి బాట వదిలి జనాల్లోకి రావడానికి ప్రధాన కారణాలుగా చెప్తున్నారు.

# గిరిజన వృద్ధ దంపతులకు న్యాయం చేయాలి

### దాడిచేసిన వారిని

### కఠినంగా శిక్షించాలి...

### టి జి ఎస్ జిల్లా నాయకుడు వాంకుడోతు వీరు నాయక్

### దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు

### చేయాలి...

### టిజిఎస్ నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /అక్టోబర్ 4 మన దునియా**



మండల కేంద్రంలోని సుందరయ్య నగర్ కాలనీ లో నివాసం ఉంటున్న గిరిజన వృద్ధ దంపతులు మడకం రాజులు, భద్రమ్మ ల ఇంటి స్థలాన్ని అక్రమించాలని చూస్తున్న గిరిజనేతరులు, కుమారి, తన్నీరు శ్రీకాంత్, యలమంచిలి సునీల్, తన్నీరు రాములు, రాణి లపై చర్యలు తీసుకోని గిరిజన వృద్ధ దంపతులను న్యాయం చేయాలని సుందరయ్య నగర్ గిరిజన నాయకులు డిమాండ్ చేసారు. ఆదివారం మండల కేంద్రంలోని సుందరయ్య నగర్ లో బాధిత వృద్ధ దంపతులతో కలిసి స్థానిక గిరిజన మహిళలు శ్యామల, కాంతమ్మ, గడ్డం లలిత, పూనేం లక్ష్మీ, ధారా ప్రవల్లిక, నీలం నాగేష్, ధారా బాలరాజు, ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన వృద్ధ దంపతుల దిన పరిస్థితిని చూసిన స్థానిక ప్రజాప్రతినిధులు,స్థానిక ఎమ్మెల్యే గారు, ఐటిడిఎ ద్వారా వృద్ధ దంపతులకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేస్తున్న క్రమంలో పక్కనే స్థలంలో ఉన్న కుమారి, మరియు శ్రీకాంత్, యలమంచిలి సునీల్ కుమార్ లు ఈ నెల 2వ తేదీన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని అడ్డుకొని గిరిజన వృద్ధ దంపతులను కులం పేరుతో దూషించి దాడి చేశారు. ఈ విషయమై అదేరోజు బాధితులు ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. స్థానిక ఎస్సై సంఘటన స్థలానికి వచ్చి హద్దులు చూపించి, వెళ్లారు. పోలీసులు తెలిపిన ప్రకారం మరల ఈ రోజు ఇంటి నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో వారు వచ్చి అడ్డుకోవడం తోపాటు మడకం రాజులు పై దౌర్జన్యం చేస్తుండగా పక్కనే ఉన్న వార్డు మెంబర్ అయిన వీరు నాయక్ వచ్చి ఏమైనా ఉంటే మాట్లాడుకోవాలి అని చెప్పడంతో వీరు నాయక్ ను కులం పేరు తో దూషించి పై ముగ్గురు కలిసి దాడి చేశారు. అలాగే పక్కనే ఉన్న గిరిజనులు తెల్లం శ్యామల, కాంతమ్మ లను, కులం పేరుతో దూషిస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గిరిజన వృద్ధ దంపతుల ఇంటి స్థలాన్ని అక్రమించాలని చూస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోని, గిరిజనులు అయిన శ్యామల, కాంతమ్మ, వీరు నాయక్ ని కులం పేరుతో దూషించి దాడి చేసి గాయ పరిచిన , సునీల్, కుమారి , శ్రీకాంత్, రాములు, రాణి ల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, కు మరియు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది.స్థానిక అధికారులు స్పందించి గిరిజన వృద్ధ దంపతులకు న్యాయం చెయ్యాలి అని డిమాండ్ చేసారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి ఏడుగురు అరెస్ట్

**మన దునియా, అక్టోబర్ 04,మంచిర్యాల జిల్లా**

మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీ ప్రాంతంలో డబ్బులు పందెంగా పెట్టి అక్రమంగా పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఐ దీకొండ రమేష్ సిబ్బంది ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా దాడి నిర్వహించారు.బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ బస్తీలో నిర్వహించిన ఈ దాడిలో అక్రమంగా పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి 52 పేకముక్కలు, రూ.10,480 నగదు, 7 మొబైల్ ఫోన్లు, ఒక హీరో హోండా సీడీ 100 ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అదుపులోకి తీసుకున్న ఏడుగురు వ్యక్తులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, పేకముక్కలు, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. అక్రమ పేకాట, జూదం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.




## సంస్థాగత మంత్రి మధుకర్ జీని కలిసిన బిజెపి రాష్ట్ర నేతలు సోమారపు లావణ్య అరుణ్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 4 పెద్దపల్లి జిల్లా మన దునియా**

: తెలంగాణ రాష్ట్ర సంస్థాగత మంత్రి మధుకర్ జీని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య, అరుణ్ కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత అంశాలు, రామగుండం నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, కార్యకర్తల సమన్వయం తదితర విషయాలపై మధుకర్ జీతో చర్చించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలపై నిరంతరం కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై ఈ భేటీలో చర్చ జరిగినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మధుకర్ జీని సాదరంగా కలిసి పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తదితరులు పాలొగొన్నారు.



## భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం

### శ్రీ కోదండ రామాలయంలో ఆధ్యాత్మిక శోభ

**సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 4: మన దునియా**

నేరేడుచర్ల శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం ప్రణవధామం ఆధ్యాత్మిక సేవా పీఠం ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పీఠం అధ్యక్షుడు శ్యామలరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సామూహిక పారాయణాన్ని ప్రారంభించారు. నేరేడుచర్లతో పాటు మిర్యాలగూడ, సూర్యాపేట, గరిడేపల్లి, హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల నుంచి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మూడుసార్లు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సనాతన ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక చైతన్య వికాసం, సమాజ సేవ లక్ష్యంగా పీఠం పనిచేస్తోందని శ్యామలరావు తెలిపారు. అనంతరం ఆలయ పూజారి రవికుమార్ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం నిర్వహించి, దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, పీఠం సమన్వయకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATEHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST-506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATEHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST-506349. TELANGANA STATE, TITEL-code: RNI NUMBER; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com